క్లుప్తంగా

కిడ్నీ బాధితుడికి రూ.10 వేలు పింఛన్


పి.రామకోటయ్యకు పింఛన్ అందజేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్

దెందులూరు: గంగన్నగూడెంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకుంటున్న పాకలపాటి రామకోటయ్యకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 10 వేల పెన్షన్‌ను సోమవారం వెల్ఫేర్ అసిస్టెంట్ తోట కిషోర్, వైఎస్సార్‌సీపీ నాయకులు మొటపర్తి గాంధీ అందజేశారు. మెరుగైన వైద్య సేవలు పొందాలని, త్వరితగతిన కోలుకోవాలని గాంధీ ఆకాంక్షించారు.

ఉంగుటూరులో నేడు 'గడపగడపకు'

ఉంగుటూరు: ఉంగుటూరులో మంగళవారం ఎమ్మెల్యే వాసుబాబు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు తెలిపారు. 175వ రోజు మంగళవారం 4 గంటలకు నిర్వహించనున్న ఈకార్యక్రమంలో భాగంగా సెంటర్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తల, పార్టీ అభిమానులు, ప్రజలు పాల్గొనాలని మంగరావు కోరారు.

కుష్టు రహిత సమాజమే లక్ష్యం


కుష్టురోగుల గుర్తింపు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కుటుంబ సంక్షేమ శాఖ జేడీ నిర్మల గ్లోరి

పెదపాడు: కుష్టు రహిత సమాజమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని కుటుంబ సంక్షేమ శాఖ జాయింట్ డైరక్టరు నిర్మల గ్లోరి అధికారులను ఆదేశించారు. పెదపాడులో సోమవారం కుష్టురోగుల గుర్తింపు కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ శాఖ జాయింట్ డైరక్టరు నిర్మల గ్లోరి పాల్గొని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వైద్యశాఖ అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. జూలై 16నాటికి ఇంటింటా సర్వే పూర్తి చేయాలన్నారు. అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ రత్నకుమారి పెదపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టరు చక్రధర్, డాక్టరు ఆనంద్‌పాల్ ఎంపీహెచ్‌ఈఓ పార్వతీశం స్థానిక ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

కోతుల బెడదను నివారించండి

ఉంగుటూరు : కోతులు హల్‌చల్ చేయడంతో బెంబేలెత్తుతున్నామని గ్రామం నుంచి వాటిని తరలించాలని వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలు మంద జయలక్ష్మి కోరారు. సోమవారం ఉంగుటూరులో గ్రామ సభ సర్పంచి బందారు సింధు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మంద జయలక్ష్మి ఈ సమస్యలను ప్రస్తావించారు. టోల్‌గేట్ విషయం మాట్లాడుతూ గ్రామంలోకి వాహనాలు రాకుండా చర్యలు, జగనన్న సురక్ష , గడపగడపకు కార్యక్రమంపై సభలో చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ పెనుగొండ బాలకృష్ణ, ఉపసర్పంచి పాతూరి జగదీష్, కార్యదర్శి గిరిధర్, వలటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సొసైటీలను కాపాడాలి

ఏలూరు రూరల్: ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలను (పీఏసీఎస్) కాపాడాలని ఏపీ స్టేట్ అగ్రికల్చర్ కో–ఆపరేటివ్ సొసైటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.అజయ్‌కుమార్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సొసైటీ ఉద్యోగులు ధర్నా చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరే పీఏసీఎస్ సిబ్బందికి పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని సంఘం నాయకులు కోరారు. అనంతరం ఆర్.లింగరాజు, టి.గంగరాజు, పి.సుబ్బారావు, జి.వీరయ్య తదితరులు జిల్లా కలెక్టర్‌ను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందించారు.

జగనన్న సురక్షతో పేదలకు మేలు


ప్రత్తికోళ్లలంకలో ప్రజలకు ధ్రువపత్రాలు అందిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్

ఏలూరు రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ అపూర్వ భారతి అన్నారు. సోమవారం ఏలూరు మండలం ప్రత్తికోళ్లలంకలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పొందాల్సిన ధ్రువపత్రాలు గ్రామస్థాయిలో అందించడం ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు. డీఆర్వో, ప్రత్యేక అధికారి ఏవీఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరవ చేయడమే జగనన్న సురక్ష లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా 487 మందికి పలు రకాల ధ్రువపత్రాలను అందజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్ష'

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- శ్రీరామవరంలో జగనన్న సురక్ష కార్యక్రమం


శ్రీరామవరంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 92 శాతం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. సోమవారం శ్రీరామవరంలో సర్పంచ్, దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అధ్యక్షతన సచివాలయ ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమ సభ జరిగింది. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించి, అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, చిరునవ్వు, భవిష్యత్తు పట్ల భద్రత ఉండాలన్న లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి ఇంటికి ఎమ్మెల్యేలను, అన్ని శాఖల అధికారులను, ఉద్యోగులను పంపించి జగనన్న సురక్ష ద్వారా మిగిలిన ఉన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా గ్రామగ్రామాన క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని మాట్లాడుతూ శ్రీరామవరంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గంటా ప్రసాద్, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య, ఎంపీడీఓ ఏబీపీపీ లక్ష్మి, వైఎస్సార్ సీపీ శ్రీరామవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు అక్కినేని శ్రీనివాసరావు, పర్వతనేని వెంకట్రాజు, ఎంపీటీసీ కాలి ఇస్రాయేలు, గ్రామ సర్పంచులు పర్వతనేని శ్రావణి సుధీర్, యలమర్తి రేవతి రామకృష్ణ, బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ, బోదుల స్వరూప్, పరసా లక్ష్మి సుజాత, శనిపల్లి రామకృష్ణ (విష్ణు), కోటే నాగమల్లేశ్వరి కుమార్, సొసైటీ అధ్యక్షులు పాకలపాటి శ్రీనివాసరావు, నల్లూరి వెంకట్రామయ్య (బాబి), కొమ్మిన రాము, తోట అచ్చియ్య, కొలుసు గణపతిరావు, వైఎస్సార్ సీపీ నేత పీవీ రావు, ఏలూరు రూరల్ మండల అధ్యక్షుడు తేరా ఆనంద్, నాయకులు, నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


శ్రీరామవరంలో భారీ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి


శ్రీరామవరంలో రూ. 3 కోట్లతో నిర్మించనున్న శ్రీరామవరం- సీతంపేట రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్మన్ గంటా పద్మశ్రీ

శ్రీరామవరంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

ప్రజల సౌకర్యం, అభివృద్ధి, సంక్షేమం ఒక్క వైఎస్సార్ సీపీతోనే సాధ్యపడుతుందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్మన్ గంటా పద్మశ్రీ ప్రసాద్ అన్నారు. సోమవారం శ్రీరామవరంలో సర్పంచ్, మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని అధ్యక్షతన రూ. 22 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవం రూ. 3 కోట్లతో నిర్మించనున్న శ్రీరామవరం- సీతంపేట రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రోడ్ల నిర్మాణం, గృహ నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు.శ్రీరామవరం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి, జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీకు సర్పంచ్ కామిరెడ్డి నాని ఆధ్వర్యంలో యువత, మహిళలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.శ్రీరామవరం నుంచి ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, నాని ఆధ్వర్యంలో ర్యాలీ, బైక్ ర్యాలీ నిర్వహించారు.

మైనార్టీ, క్రిస్టియన్ల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

దెందులూరు: రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం, క్రిస్టియన్, జైన్, సిక్కులకు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అభివృద్ధికి చర్యలు తీసుకుందని మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎన్‌ఎస్ కృపావరం అన్నారు. సోమవారం దెందులూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మైనార్టీలకు షాదీఖానాలు నిర్మించి, శ్మశాన వాటిక, కమ్యూనిటీ హాలు నిర్మాణం, క్రైస్తవులకు చర్చిలు నిర్మిస్తుందన్నారు, చర్చిలో పనిచేసే పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు, మసీదులో పనిచేసే ఇమామ్‌లకు రూ.15వేలు, మజ్జీమ్‌లకు రూ.10 వేలు చొప్పున అందిస్తామన్నారు. కల్యాణమస్తు, జగనన్న షాదీ తోఫా కార్యక్రమం ద్వారా 21 సంవత్సరాలు నిండిన వరుడు, 18 సంవత్సరాలు నిండిన వధువు ఇద్దరూ 10వ తరగతి పాసై ఉంటే ప్రభుత్వం తరఫున వివాహానికి రూ. లక్ష అందించడం జరుగుతుందన్నారు. మైనార్టీలకు జగనన్న విదేశీ విద్య ద్వారా ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఏలూరు జిల్లా కైకలూరుకు చెందిన బాలికకు ఖజికిస్తాన్‌లో ఎంబీబీఎస్ చదువుకు రూ.50లక్షలు ఆర్థిక సాయం అందించిందన్నారు. ముస్లింలకు సబ్సిడీద్వారా హజ్ యాత్ర (మక్కా), క్రిస్టియన్లకు ఎరూసేలం యాత్రకు సబ్సిడీ ద్వారా రేషన్ కార్డు కలిగిన వారికి రూ. 60 వేలు అందిస్తామన్నారు. మైనార్టీలు, క్రిస్టియన్లు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సాయిదివ్య రూపం.. జ్ఞానకాంతి దీపం


సాయినాథునికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ


పూళ్ల హెచ్ఎం భువనేశ్వరరావును సత్కరించిన అన్నేవారిగూడెం హెచ్ఎం ఎస్‌కే మస్తాన్, విద్యార్థులు

పెదవేగి : గురుపౌర్ణమి సందర్భంగా పెదవేగి మండలం రాట్నాలకుంటలోని శ్రీ షిరిడి సాయి మందిరాన్ని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ సందర్శించి పూజలు చేశారు. గురుపౌర్ణమి సందర్భంగా కొఠారు అబ్బయ్య మెమోరియల్ షిరిడి సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కొఠారు రామచంద్రరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వైఎస్సార్ సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి సప్పా మోహన్ మురళి పాల్గొన్నారు.

వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

భీమడోలు: గురుపౌర్ణమి పండుగను మండల వ్యాప్తంగా భక్తులను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని భీమడోలు, గుండుగొలను, పాతూరు, పూళ్ల, ఎంఎంపురం గ్రామాల్లో ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. భీమడోలులో షిర్డిసాయిబాబాను విశేష అలంకరణంతో ముస్తాబు చేసారు. గుండుగొలనులోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహాన్ని శాకాలంకరణ చేసారు.


గుండుగొలనులో ప్రత్యేక అలంకరణంలో సాయి బాబా

గురువే దైవం

భీమడోలు: గురుపౌర్ణమిని పురస్కరించుకుని అన్నేవారిగూడెం శ్రీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, హెచ్ఎం ఎస్‌కే మస్తాన్ సోమవారం పూళ్ల హెచ్ఎం పి.భువనేశ్వరరావును దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. దుద్దేపూడి పంచాయతీ శివారు అన్నేవారిగూడెంలోని శ్రీ ఉన్నత పాఠశాలకు చెందిన అన్నేవారిగూడెం, దుద్దేపూడి, కోడూరుపాడులోని 16 మంది 8వ తరగతి బాలబాలికలు పూళ్ల ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతిలో చేరారు. గురుపౌర్ణమి సందర్భంగా హెచ్ఎం ఎస్‌కే మస్తాన్ ఆధ్వర్యంలో బాలబాలికలు పూళ్ల హెచ్ఎం పి.భువనేశ్వరరావును దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎస్‌కే మస్తాన్ చిన్నారులను ఆశీర్వదించి గురువును మించిన దైవం లేదని పేర్కొన్నారు.

మండల విద్యాశాఖాధికారులు బాధ్యతల స్వీకరణ


దెందులూరు ఎంఈఓ ఆకెళ్ల వరప్రసాద్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు


భీమడోలులో అభినందిస్తున్న డీఐ డి.సాంబశివరావు, ఉద్యోగులు

దెందులూరు: దెందులూరు ఎంఈఓగా ఆకెళ్ళ నాగవెంకట వరప్రసాద్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. వరప్రసాద్ ఆచంట ఎంఈఓగా పనిచేసి ప్రస్తుతం గోపన్నపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఇటీవల నిర్వహించిన కౌన్సెలింగ్, పదోన్నతుల్లో దెందులూరు ఎంఈఓ–1గా నియమితులయ్యారు. ఎంఈఓను ఉపాధ్యాయులు భవాని, మాసగిరి శ్రీనివాస్, నేరెళ్ళ రాజ్‌కుమార్, హేబేలు, సత్యనారాయణ తదితరులు కలిసి అభినందించారు.

భీమడోలు ఎంఈవోగా శ్రీనివాసరావు

భీమడోలు: భీమడోలు ఎంఈవోగా ఈ.శ్రీనివాసరావు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కొయ్యలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తున్న ఈ.శ్రీనివాసరావుకు పదోన్నతిలో భాగంగా భీమడోలు ఎంఈవో1గా బదిలీ చేసారు. మూడేళ్లుగా ఇన్‌చార్జి ఎంఈవోగా పని చేస్తున్న ఏలూరు అర్బన్ డీఐ డి.సాంబశివరావు నుంచి ఆయన ఛార్జి తీసుకున్నారు. ఎంఈవోను ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందించి అభినందనలు తెలిపారు. భీమడోలు మండల విద్యాధికారి పోస్టు మూడేళ్లుగా ఖాళీగా ఉండడంతో ఏలూరు అర్బన్ డీఐ డి.సాంబశివరావు అదనపు బాధ్యతలను స్వీకరిస్తున్నారు. కొయ్యలగూడెం ప్రభుత్వ పాఠశాలనుంచి వచ్చిన ఆయన ఇక్కడ ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించారు. ఎంఈవో 2 ఏవీఎస్ఎస్ భాస్కరకుమార్, పీఆర్‌టీయు నాయకులు మండే సుధాకర్, ఎం.శరీన్, యుటీఎఫ్ నాయకులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఉంగుటూరు మండల విద్యాశాఖాధికారిగా రవీంద్ర భారతి

ఉంగుటూరు: ఉంగుటూరు మండల విద్యాశాఖాధికారిగా ఎస్ రవీంద్ర భారతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు ప్రభుత్వ బాలకల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా రవీంద్రభారతి పనిచేస్తూ పదోన్నతిలో భాగంగా ఇక్కడికి బదిలీ అయ్యారు. ఉంగుటూరు ఎంఈవో–2 శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


భీమడోలులో మొక్కలు నాటుతున్న సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు కానుమిల్లి శేఖర్‌రావు

భీమడోలు: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా సత్యసాయి సేవా సంస్థ అధ్యక్షుడు కానుమిల్లి శేఖర్‌రావు అన్నారు. శ్రీసత్యసాయి ప్రేమ తరూ అనే నినాదంతో సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా గురుపౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం కొవ్వూరు, గుండుగొలను జాతీయ రహదారి మార్గంలో సూరప్పగూడెం వద్ద 150 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి మండల సమితి కన్వీనర్ వర్ధినీడి సత్యసాయి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు కానుమిల్లి శేఖర్‌రావు హాజరయ్యారు. కేఎల్ఎన్ మూర్తి, యలమర్తి సత్తిబాబు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందించడమే లక్ష్యం


కోరుకొల్లు పంచాయతీలో ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు

భీమడోలు: అర్హత గల ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ లబ్ధిని అందించడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఏ పీఈ ఆర్.వి జయరాజు అన్నారు. కోరుకొల్లులో సోమవారం జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారిణి సీహెచ్ సద్మావతి దేవి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల ప్రత్యేకాధికారి ఆర్.విజయరాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఆవశ్యకతను వివరించారు. అనంతరం కోరుకల్లు, రత్నాపురం, బద్రికోడు, లక్ష్మీపురం, సీతారామనగరం గ్రామాల్లోని ప్రజలకు 233 ధ్రువీకరణ పత్రాలను అందించారు. మెడికల్ క్యాంపు నిర్వహించారు. గ్రామంలోని 47 మొక్కలు నాటారు. సర్పంచ్ దాట్ల సుబ్బలక్ష్మీ, డిప్యూటీ తహసీల్దార్ షంషుద్దీన్, ఈవోఆర్‌డీ ముత్తయ్య, ఎంపీటీసీ తోటకూర రామలింగరాజు, పంచాయతీ ఈవో మురళీ, సచివాలయ కార్యదర్శి కె.లావణ్య, సచివాలయ ఉద్యోగులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా పేదలకు న్యాయం

ఉంగుటూరు: జగనన్న సురక్ష ద్వారా పేదలకు న్యాయం జరుగుతందని పలువురు ప్రజాప్రతినిధులు, అధికార్లు పేర్కొన్నారు. సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం చిన్న వెల్లమిల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సర్పంచి వి .కుమర్‌రాజ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ గంటాశ్రీలక్ష్మి పాల్గొన్నారు.వైసీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు మాట్లాడుతూ చిన్న వెల్లమిల్లిలో వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి 278 అర్జీలు తీసుకున్నారని వాటిని పరిష్కరించామని తెలిపారు. సచివాలయాల మండల కనీ్వనర్ పెనుగొండ బాలకృష్ణ, ఉప సర్పంచి వీరాబత్తులు నాగు, సొసైటీ అధ్యక్షుడు మల్లారెడ్డి శేషగిరి, తహసీల్దారు వెంకటరమణ, ఎంపీడీవో ఆంజనేయులు, డీటీ బొడ్డేపల్లి ప్రసాదు, పలువురు అధికార్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెక్కలు నాటారు. అర్జీలు అందించిన వారికి సమావేశంలో సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్న సురక్ష

పెదవేగి : జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజాసమస్యల పరిష్కార వేదిక అని ఈ కార్యక్రమంలో విద్య, వైద్యం, ఉపాధి, భూ సమస్యలు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ బి లావణ్య వేణి అన్నారు. సోమవారం జేసీ పెదవేగి మండలం గార్లమడుగులో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గతంలో ఒక సర్టిఫికెట్ పొందాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, నేడు అలాంటి పరిస్థితి నుంచి ప్రజల అవసరాలను వలంటీర్‌ల ద్వారా గుర్తించి ఉచితంగా వారికి అవసరమైన ధ్రువపత్రాలను అందించే చక్కటి ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. అనంతరం 506 ధ్రువపత్రాలు జేసీ లావణ్య వేణి చేతులమీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన పలు స్టాల్స్‌ను ఆమె పరిశీలించారు. పెదవేగి ఎంపీపీ తాతా రమ్య, గ్రామ సర్పంచ్ జిజ్జువరపు నాగరాజు, గ్రామ నాయకులు మే డికొండ కృష్ణారావు, ఎంపీడీఓ రాజ్ మనోజ్, పెదవేగి మండల డిప్యూటీ తహసీల్దార్ భ్రమరాంబ, పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ అధికారి రోజీ మేరీ, ట్రాన్స్ కో ఏ ఈ శ్రీనివాస్ పాల్గొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం కొప్పాకలో గ్రామ సభ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో 650 ధ్రువపత్రాలను లబ్ధిదారులకు సొసైటీ అధ్యక్షుడు చళ్లగొళ్ళ భూస్వామి, తహసీల్దార్ ఎన్ నాగరాజు అందించారు. జగనన్నను చెబుదాంలో భాగంగా 12 స్పందన ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం దళిత స్మశాన వాటిక, ఆక్రమణలో వుంత దారులను వారం లోపు సర్వే చేయించి హద్దులను నిర్ణయించాలని సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారిని తహసీల్దార్ ఆదేశించారు. కొప్పాక ప్రెసిడెంట్ పారసరం భాస్కర దీక్షితులు, పెదకడిమి సొసైటీ చైర్మన్ చల్లగోళ్ల వెంకటేశ్వరరావు(భూస్వామి), ఎంపీటీసీ, వార్డు మెంబర్లు తహసీల్దారు, ఈఓపీఆర్డీ, ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


చిన్న వెల్లమిల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ గంటాశ్రీలక్ష్మి


గార్లమడుగులో మొక్క నాటుతున్న జాయింట్ కలెక్టర్, స్థానిక నాయకులు

రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలన


కొవ్వలిలో శ్రీనివాసరావుపేటలో రూ.9.36 లక్షలతో పైపులైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: రాష్ట్రం ప్రజలకు ఆదర్శవంతమైన పాలన అందిస్తూ, ప్రతి గడపలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. సోమవారం రాత్రి కొవ్వలిలో గ్రామ వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు, దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి రంగారావు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత శ్రీనివాసరావుపేటలో జలజీవన్ మిషన్ పథకంలో రూ.9.36 లక్షలతో నిర్మించనున్న పైపులైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తపేట, శ్రీనివాసరావుపేటలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి సంబంధిత ఉద్యోగులకు సిఫార్సు చేశారు. బీసీ జిల్లా అధ్యక్షుడు గంటా ప్రసాద్, పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీవైస్ చైర్మన్ పీ.విజయ్‌బాబు, మండల వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లా వీరాస్వామి, ఇతర గ్రామాల ప్రజాప్రతినిధులు, మండలాధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులున్నారు.

డీపీఓని కలిసిన కార్యదర్శులు

పెదపాడు: ఏలూరు జిల్లా పంచాయతీ కార్యదర్శిగా నియమితులైన పూర్ణచంద్రరావును పెదపాడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం గౌరవ అధ్యక్షుడు వీజేఎంఆర్ కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శులు ధర్మగోవిందు, వినోద్‌కుమార్, పాల్గొన్నారు.

టైం స్కేల్ అమలు చేయాలి

ఏలూరు రూరల్: నేషనల్ హెల్త్‌మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని ఎన్‌హెచ్ఎం జేఏసీ చైర్మన్ డి.దయామని కోరారు. సోమవారం ఎన్‌హెచ్‌ఎం జేసీ పిలుపు మేరకు ఉద్యోగులు ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. స్టాఫ్‌నర్సులు స్వర్ణ, కుసుమ, దీవెన, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నాటికలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నగరానికి చెందిన హిందూ యువజన సంఘం, హేలాపురి కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న అల్లూరి సీతారామరాజు స్మారక ఆహ్వాన నాటిక పోటీల్లో భాగంగా మూడో రోజు సోమవారం స్థానిక వైఎంహెచ్ఏ హాలులో ప్రదర్శించిన నాటికలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. సాయంత్రం 6.30 గంటలకు వీరన్నపాలెంకు చెందిన కళానికేతన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రదర్శించిన స్థిరాస్తి నాటిక ఆద్యంతం రక్తికట్టిస్తూ వీక్షకులను ఆకట్టుకుంది. అనంతరం నగరానికి చెందిన కళాకారులు వి.రామాంజనేయులు రామునిగా, మండవ రాజగోపాల కృష్ణ ఆంజనేయునిగా ప్రత్యేకంగా ప్రదర్శించిన శ్రీ రామాంజనేయ యుద్ధం (యుద్ధ సన్నివేశం) లోని పౌరాణిక పద్యాలు కళాభిమానులను పరవశింపచేశాయి. ఈ నాటికకు వీ.సురేష్ రాజు సంగీతం అందించారు. కార్యక్రమంలో హిందూ యువజన సంఘం మేనేజ్ మెంట్ కమిటీ ఇన్‌చార్జి ప్రధాన కార్యదర్శి వేమా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

